సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,1 అక్టోబర్ 2024

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి వినతి

- జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీపీఎం బృందం

రంపచోడవరం,మేజర్ న్యూస్ : 'పోలవరం' ముంపు నిర్వాసితులకు సంబంధించి పునరావాస సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సిపిఎం నాయకులు సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద కలిసారు. రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 11 గిరిజన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దేవీపట్నం మండలం గోదావరిలో చేపల వేట నిర్వహించి లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడినవారిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు క్రింద నష్టపోయిన స్థానిక గిరిజన నిర్వాసితులకు గోదావరిలో చేపలు పట్టే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన్న కిరణ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వాణిశ్రీ, పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లి రెడ్డి, విద్యాసాగర్, మడకం శంకరమ్మ తదితరులు ఉన్నారు.

పచ్చని గ్రామాలకు కెబికె బయోటెక్ గండం !

- రాకాసి కంపెనీ యాజమాన్యానికి ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు నోటీసులు
- కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం గాలికి..
- ప్రమాదం అంచున స్టోరేజీ ట్యాంకులు.. సెన్సార్లు, అలారం సిస్టమ్ ఎక్కడ?
- పచ్చని గ్రామాలపై హైడ్రోకార్బన్ వాయువు పంజానా !
- పిడిఎస్ బియ్యం నూకలతో ఇథనాల్
- అత్యంత ప్రమాదకర ఫ్యాక్టరీ
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గత అధికారి రెడ్డి అవినీతి!
- ఫ్యాక్టరీ వ్యర్థాలతో వాయు, భూగర్భ జలాలు కలుషితం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానికులు

పరిశ్రమల నుంచి విడుదలవుతున్నకాలుష్యం కారణంగా పెద్దాపురం నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు, ప్రజానీకం విలవిల్లాడుతున్నాయి. అటు మానవాళి ఇటు జీవకోటి అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. కాలుష్య రక్కసి కబంద హస్తాల్లో మండలం ఇప్పుడు కీలుబొమ్మగా మారింది. ఇథనాల్ పరిశ్రమ వెదజల్లుతున్న, విడుదల చేస్తున్న వాయు, జల కసారం కారణంగా నోరు లేని మూగజీవాలు పండుటాకుల్లా రాలిపోతున్నాయి. కేవలం పిసిబిలో బదిలీపై వెళ్ళిన ఓ అధికారి నిర్లక్ష్యం, అవినీతి కారణంగా ఇంత జరిగిందని ప్రజలు వాపోతున్నారు .ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా సదరు పిసీబి అధికారి రెడ్డి బుట్టదాఖలు చేస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. ఈ కంపెనీ వల్ల తమ బతుకులు బాగుపడతాయి, తాము పండించిన పంటలకు మంచిగిరాకీతో కొంటారని... అదేవిధంగా తమకు స్థానికంగా ఉద్యోగాలు ఫ్యాక్టరీలో వస్తాయని నమ్మిన ప్రజలను

- మిగతా 2 లో..

కాలుష్య కారక కంపెనీలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలతో అనారోగ్యం బారిన పడుతున్నారు. పెద్దాపురం నియోజకవర్గం చినబ్రహ్మదేవం గ్రామంలో ఓ కంపెనీ నుంచి ప్రమాదకరమైన రసాయన వాయ వులు, వ్యర్థ జలాలు వేల లీటర్ల గ్యాలన్లలో వెలువడుతున్నాయి. చుట్టుప్రక్కల ఉన్న పచ్చని పల్లెల్లో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు నోటీసులతో మండే దూళితో ప్రజలు ఎంత గండంలో ఉన్నారో తేటతెల్లం అవుతుంది. అయినా చీమ కుట్టినట్లు కూడా యాజమాన్యానికి లేకపోవడంపై తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రతి స్టోరేజ్ ట్యాంకులకి హైడ్రోకార్బన్ సెన్సార్‌లను గాని అమర్చడం జరగలేదు. ధూళితో మండే స్వభావం వల్ల నిత్యం ప్రమాదం అంచున బిక్కుబిక్కు మంటూ కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులు, ప్రజల రక్షణ గాలిలో దీపంలా ఉందన్న విమర్శలు ఉన్నాయి. కార్మికులకు శిక్షణ ఇవ్వడంలో కూడా యాజమాన్యం తీవ్ర వైఫల్యం చెందిందని అధికార వర్గాలు గుర్తించాయి.2024 సంవత్సరానికి భద్రతా ఆడిట్ సమర్పించకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా చర్చ జరుగుతోంది. విషం చిమ్మే ఫ్యాక్టరీ వల్ల ఇప్పటికే అనారోగ్యాల బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతూ వస్తున్నట్లు తెలుస్తోంది. లాభాపేక్షే గాని యాజమాన్యం రైతుల పక్షాన నిలిచిన దాఖలాలు లేనేలేవని అంటున్నారు. మద్దతు ధరకి యాజమాన్యం ధాన్యం కొనుగోలు జరగడం లేదు. దొడ్డిదారిలో కెర్నల్స్ రైస్ ఉన్న వందల టన్నుల చౌక బియ్యం నూకలు కొంటూ... వ్యాపారం చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా

దేవరపల్లి,మేజర్‌న్యూస్ : దేవరపల్లి మండల విశ్వ హిందూ పరిషత్ కన్వీనర్ మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ ఆధ్వర్యంలో దేవరపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో సభ్యులు తూర్పుగోదావరి జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది సభ్యులు రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్లులో తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం అయిన కారణంగా ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ద్వారా ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మునకు తూర్పుగోదావరి జిల్లా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యదర్శి భూపతి రాజు సుబ్బరాజు మాట్లాడుతూ హిందూ పవిత్ర దేవాలయాలు నిర్వహణను ప్రభుత్వ నియంత్రణ నుండి హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరారు.

ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదం తయారీ విషయంలో యావత్ భారత దేశంలో ఉన్న హిందువుల విశ్వాసాలను మనోభావాలు దెబ్బతిన్నాయని దీనిపై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు దూలం వీర వెంకట గనిరాజు, అనంత వెంకటరమణ, బాల వెంకటేశ్వరావు , దినేష్ వైష్ణవ్, శ్రీనివాస్ వర్మ, కొత్తపల్లి గీత, ఎం. సుబ్బారాయుడు, వై.కే. శ్రీనివాస్, గమిని వెంకటరత్నం, నీలం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలి

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. విశాఖపట్నం దివీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత సురేష్ కుమార్ 128 వీల్ చైర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో నడవలేని రోగులకు వీల్ చైర్‌లో ఆసుపత్రి లోపలికి వైద్య సేవలు అందించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్లోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెండేసి వీల్ చైర్ చొప్పున మొత్తం 64 వీల్ చైర్లు అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రికి నాలుగు వీల్ చైర్లు ఏర్పాటు చేసిన దివీస్ స్వచ్ఛంద సేవ సంస్థ సురేష్‌కు అభినందనలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ వైద్యాధికారులకు వీల్ చైర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జమాల్ భాషా, ఏడిఎం అండ్ హెచ్ఓ జి.శిరీష, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం వెంకట ఇందిరా, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, వైద్యాధికారులు కె.వి. ఎన్. నిరంజన్, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, డిఎల్‌డిఓ కోటేశ్వరరావు, ఎంపీడిఓ వీర కిషోర్, ఏఎంఓ రాజు, డిసి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

15 కేజీల నీటి గడ్డలను కడుపులో నుంచి ఆపరేషన్ చేసి తొలగించిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం

కూనవరం,మేజర్‌న్యూస్ : భద్రాచలం నిఖిత హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం,జగ్గవరం గ్రామానికి చెందిన కుంజ రత్తమ్మ ,51 సం,,లు తీవ్రమైన కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ నిఖిత హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగింది.స్కానింగ్ చేస్తే 15 కేజీల నీటి గడ్డలు ఉన్నాయని ఆపరేషన్ చేసి వాటిని తొలగించాలని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు గారికి విషయం తెలియజేయగా డాక్టర్ గారు ఆపరేషన్ చేసి 15 కేజీల నీటి గడ్డలను గంటన్నర సమయం కేటాయించి ప్రాణానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని బయటికి తీశారు. వెంటనే స్పందించి ఆపరేషన్ చేసి తొలగించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి,హాస్పిటల్ సిబ్బందికి రత్నమ్మ గారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎన్టీఆర్ పక్కా ఇళ్లకు బకాయిలు చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా కార్యదర్శి కె.వి.కె.రంగారావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : గత తెలుగుదేశం పార్టి అధికారంలో ఉన్నప్పుడు 2017 నుండి 2019 వరకు నిర్మించిన ఎన్టీఆర్ పక్కా ఇళ్లకు సంబంధించిన బకాయిలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పార్టీ జిల్లా కార్యదర్శి కె.వి.కె.రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ బకాయిలు జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కోట్లు రూపాయలు ఇవ్వకుండా ఆపివేసి అనేక లక్షల మంది పేద ప్రజలను అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో గృహ లబ్ధిదారునికి సంబంధించిన ఇల్లు అధికారులు సర్వే చేసి ఫోటో జియో టాగ్ చేయడం జరుగుతుందన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 నుండి 2017 వరకు నిర్మించిన ఇళ్లకు జియోటాగ్ జరిగి ఇంకా బకాయిలు చెల్లించని వారికి వెంటనే చెల్లించి న్యాయం చేయాలని కోరారు. అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2019 ఎలక్షన్స్ కోడ్ రావడానికి ముందు నిర్మించిన ఇళ్లను కూడా అధికారులు గుర్తించారు. గుర్తించిన వారికి కూడా బకాయిలు చెల్లించి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు.

జాబ్ మేళాలో 62 మందికి ఉద్యోగ అవకాశాలు

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి ఎస్ ఎస్ డి సి), జిల్లా ఉపాధి కార్యాలయం, ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి అధికారి సంగీత హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని యువత ఈ అవకాశం సద్వినియోగ పర్చుకోవాలన్నారు. జాబ్ మేళాలో ఐదు కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళా కు 182 మంది యువతీ యువకులు హాజరు కాగా 62 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి సంగీత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.రోహిణి, డిగ్రీ కాలేజ్ ఇంఛార్జి ప్రిన్సిపాల్ డి.చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్, కళాశాల స్కిల్ కోఆర్డినేటర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.జి. వెంకటేష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, సీడప్ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు నియామక పత్రాలు అందజేసి, వారిని అభినందించారు.

అద్దె భవనాలలో పెరవలి అంగన్వాడీ సెంటర్ల దుస్థితి

- బిల్డింగు పూర్తయినప్పటికీ బిల్లు మంజూరు కానీ నెం. 4 అంగన్వాడి కేంద్రం

- ప్రాథమిక పాఠశాల ఆవరణ ఖాళీగా ఉన్నప్పటికీ అంగన్వాడీ కేంద్రానికి అనుమతిలేని వైనం

పెరవలి,మేజర్‌న్యూస్ : పెరవలి మండల కేంద్రమైనప్పటికీ ఆ గ్రామంలోని అంగన్వాడీల సెంటర్ల దుస్థితి అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు గర్భిణీలకు శాపంగా మారింది అని పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల రాణి మరియు కూటమి నాయకులు ధ్వజమెత్తారు . సెప్టెంబర్ 30వ తేదీ సోమవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పెరవలి గ్రామంలో ఎస్సీ ఏరియాలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అదనపు భవనంలో నడుపుతున్న అంగన్వాడి సెంటర్ బిల్డింగు శిథిలమై పోవడంతో పెరవలి ఎస్సీ ఏరియా అంగన్వాడి కేంద్రం నెంబర్ 2 ను అద్దె భవనంలోకి మార్చవలసి వచ్చింది అన్నారు. అదే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో సగం పాఠశాల ఆవరణ ఖాళీగా ఉందని ఆవరణ ఇస్తే అంగన్వాడీ సెంటర్ ను పిల్లలకు గర్భిణీలకు అందుబాటులో ఉండే విధంగా నిర్వహించ వచ్చునని అధికారులు దీనిపై ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఓసి ఏరియాలో గత ప్రభుత్వ హయాంలోని నాయకుల నిర్లక్ష్యం వల్ల అంగన్వాడికి సొంత భవనమే లేకుండా పోయింది అన్నారు ఓసి ఏరియా అంగన్వాడి కేంద్రానికి ఇప్పటికి సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనాలలో కాలక్షేపం చేయవలసి వస్తుంది అన్నారు. బీసీ ఏరియాలో పెరవలి సచివాలయం వాటర్ ట్యాంక్ వద్ద గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ఏడు లక్షల 50 వేల రూపాయలతో నిర్మింపబడిన 4 వ నెంబర్ అంగన్వాడి భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ సదరు బిల్డింగ్ నిర్మాణానికి రావలసిన బిల్లులు ప్రభుత్వం నుండి రాకపోవడంతో గత 5 సంవత్సరాలుగా ఆ 4 వ నెంబర్ అంగన్వాడీ భవనం ప్రారంభానికి నోచుకోలేదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం పెద్దలు 4 వ నెంబర్ అంగన్వాడి భవనానికి బిల్లు మంజూరు చేసి ఆ సెంటర్ ను వినియోగంలోకి తీసుకురావాలని తద్వారా పిల్లల సంఖ్యను పెంచవచ్చునని ఆమె అన్నారు. ఈ బిల్డింగు బిల్లు మంజూరు కాకపోవటం వల్ల వినియోగంలో లేని సంగతిని సిడిపిఓ శ్రీలక్ష్మిని మేజర్ న్యూస్ అడగగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన అంగన్వాడి సెంటర్ కు బిల్లు మంజూరు కానీ సంగతి నిజమేనని నూతన కూటమి ప్రభుత్వం రాగానే పై అధికారులు తమను వివరాలు అడిగారని తాము కూడా ఈ భవనం కు బిల్లు రాని సంగతిని పై అధికారులకు తెలియజేశామని అన్నారు. పెరవలి మండలంలో అంగన్వాడీ భవనాలు పూర్తయి బిల్లులు రానివి ఈ ఒక్క బిల్డింగే ఉందని త్వరలో ఈ బిల్డింగుకు రావలసిన బిల్లు మంజూరు అవుతుందని తదుపరి ఈ బిల్డింగ్ లో 4 వ నెంబర్ అంగన్వాడి సెంటర్ ను ప్రారంభిస్తామని సిడిపిఓ శ్రీలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రమీల రాణి తో పాటు తెదేపా నాయకులు బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, మాణికి రెడ్డి మురళీకృష్ణ, పెరవలి జనసేన పార్టీ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మారిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ మరియు మొబైల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి నారా భువనేశ్వరి

దేవరపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ మరియు మొబైల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి రాజమండ్రి ముఖ్య అతిథిగా హాజరు అవుతున్న ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌లో గోపాలపురం నియోజకవర్గం టిడిపి నాయకులు ముళ్లపూడి దొరాజీ చౌదరి మరియు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

ఉచిత మెడికల్ క్యాంపు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మెడికల్ క్యాంపులలో పేద ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సూచించారు. మెడ్ యునైటెడ్ హాస్పిటల్ అమలాపురం వారిచే బేతేలు ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ సిహెచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో మెట్ల రాంజీ కాలనీ అంబాజీపేట ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు ప్రారంభించారు. బిపి, సుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నేదునూరి నాగరాజు మందులు ఉచితముగా పంపిణీ చేసారు. స్థానిక గ్రామ ప్రజలు సుమారుగా 120 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మెడ్ యునైటెడ్ వైద్యులు డా. ఉదయ్ కుమార్, పిఆర్ఓ రాధాకృష్ణ బృందం వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జెఎసి నాయకులు రెవ. సి.హెచ్. రాజేంద్ర ప్రసాద్, రెవ. కె. దయాకర్ పాల్, రెవ. కుసుమరత్నం పాల్గొన్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన ముఖ్యం

– జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో సోమవారం ఏటిడబ్ల్యూవోలు, మండలానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు సోమవారం మార్గదర్శి కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులపై అవగాహన కల్పించాలన్నారు. మార్గదర్శి ప్రోగ్రాంలో ముందుగా మాస్టర్ ట్రైనర్‌లకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్లు మండలాల్లోని ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణ ఇచ్చి, వారి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఎస్ఆర్ జిల్లా పరిధిలోని 22 మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి పాసైన బాలబాలికలు కు మార్గదర్శి ప్రోగ్రాం ద్వారా అగ్రికల్చరల్, డిప్లొమా టెక్నికల్ కోర్సులు, ఇంజనీరింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ, డిజైనింగ్, ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్, ఇంటీరియర్ డిజైనింగ్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, పైలట్, సైంటిస్ట్, డాక్టర్, న్యూట్రినిస్ట్, డైట్ ఫేషియన్, ఫార్మసిస్ట్, పారామెడికల్ కోర్సులు, ఫిజియోథెరపిస్ట్, నర్సింగ్, అగ్రికల్చర్, చార్టెడ్ అకౌంట్స్, కంపెనీ సెక్రటరీ, కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంట్స్, ఎంబీఏ, ఎయిర్ హోస్టెస్, హోటల్ మేనేజ్మెంట్, హాస్పటల్ మేనేజ్మెంట్, ట్రావెలింగ్ టూరిస్ట్, టీచర్, పోలీస్, లాయర్, జర్నలిస్ట్, లలిత కళలు, సోషల్ వర్క్, హోమ్ సైన్స్, ఇంటిగ్రేటెడ్ పీజీ, దూరవిద్య, బ్యాంకింగ్, సివిల్ సర్వీసెస్ తదితర కోర్సులు పదో తరగతి పాస్ అయిన వెంటనే ఏ కోర్సులు మీద విద్యార్థులకు ఆసక్తి ఉన్నది గుర్తించి విద్యార్థులకు ఉన్నత చదువులపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాలలో వారానికి ఒకరోజు గంట మార్గదర్శి ఒక సబ్జెక్టు చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పర్యవేక్షించి బాగా చదివేవిధంగా మాస్టర్ ట్రైనర్స్ ఒక రోల్ మోడల్‌గా విద్యార్థులను తయారు చేయాలన్నారు. గిరిజన విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉచిత భోజన వసతి, పుస్తకాలు, విద్యా సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ఏబిసిడిలుగా విభజించడం జరుగుతుందన్నారు. సి.డి విభాగాలలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి బోధన అందించాలన్నారు. లెసన్ ప్లాన్‌లు తయారుచేసి విద్యను బోధించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బాగా చదువుకొని వివిధ శాఖలలో ఉద్యోగాలు చేస్తున్నవారిని మార్గదర్శి కార్యక్రమానికి పిలిచి ఏవిధంగా చదువుకున్నది, అదేవిధంగా ఏవిధంగా ఉద్యోగాలు పొందింది విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య అభివృద్ధి చేయుటకు వివిధ రకాలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా మార్గదర్శి ప్రోగ్రాం ద్వారా వివిధ రకాలు కోర్సులు చదివి మంచి ఉద్యోగాలు పొందే మంచి ప్రోగ్రామ్ అని ఆయన అన్నారు.

రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ ఇంజనీరింగ్ కోర్సులు తీసుకునే విధంగా ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థులకుఅవగాహన కల్పించాలన్నారు.అగ్రికల్చరల్, హార్టికల్చర్ సబ్జెక్టులు తీసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మంచి ఉద్యోగాలు సంపాదించాలంటే కష్టపడి విద్యార్థులు బాగా చదవాలని, అదేవిధంగా మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రవీంద్ర, అల్లూరయ్య, హనుమంతరావు, డాక్టర్ మంజున బిబి,ఎటిడబ్ల్యూఓలు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఎల్ రజిని, క్రాంతి కుమార్, రామ తులసి, మాస్టర్ ట్రైనర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా

– కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత

కొవ్వూరు, మేజర్‌న్యూస్ : విధుల నిర్వహణలో నియమ నిబంధనలను పాటిస్తూ, చట్టబద్ధంగా వ్యవహరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత అన్నారు. సోమవారం కొవ్వూరు ఆర్డీవోగా డాక్టర్ రాణి సుస్మిత బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ జిల్లా పిఠాపురం స్వస్థలమని, హెల్త్ కేర్ మేనేజ్మెంట్లో పీహెచ్డీ చేసి, 2022 గ్రూప్ వన్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగిందని అన్నారు. 2023 అక్టోబర్ లో కళ్యాణదుర్గం ఆర్డీవోగా మొదటిసారి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల అనంతరం జరిగిన బదిలీలపై కొవ్వూరు ఆర్డీవోగా బాధ్యతలను చేపట్టడం జరిగిందన్నారు. గతంలో రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా అచీవర్స్ అవార్డును అందుకోవడంతో పాటు, గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా పీజీ లో గోల్డ్ మెడల్ తీసుకోవడం జరిగిందన్నారు. కళ్యాణదుర్గంలో చేసిన అనుభవంతో కొవ్వూరులో అందరితో కలిసి పని చేయడం జరుగుతుందని తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

– నిర్లక్ష్యంగా వాహనాలు నడిపిన వాహనదారులకు భారీ జరిమానా, కౌన్సిలింగ్

కాకినాడ, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. సోమవారం రాత్రి 8:00 గంటలకు, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు సారథ్యంలో, కాకినాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు,ట్రాఫిక్ పిఎస్-1 మరియు ట్రాఫిక్ పిఎస్-2 సిఐలు కాకినాడ నగరం నందు "అతివేగంగా మరియు రాష్ & నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలు నడిపిన 22 మంది వాహనదారులకు కౌన్సలింగ్ నిర్వహించి, వారికి భారీ జరిమానా విధించటమైనది. మరియు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్, అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది.

సిఐటియు ఆధ్వర్యంలో మహాసభ

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ధవళేశ్వరంలోనీ కాటన్ బ్యారేజ్ వద్ద ఉన్న స్థానిక సి.ఐ.టి.యు కార్యాలయం నందు దడాల. శేషారావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ టీ.అరుణ్, నగర కార్యదర్శి కామ్రేడ్ బి.పవన్ హాజరయ్యారు. ఈ మహాసభలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్.సీతారామ్ ఏచూరికి మరియు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్దదేవ్ భట్టాచార్య తదితరులకు ఈ మహాసభ నివాళులు అర్పించింది. ఈ మహాసభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కర్రి రామకృష్ణ తిరిగి కార్యదర్శిగా,దడాల శేషారావు ని సహాయ కార్యదర్శిగా ఎన్ను నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన తీర్మానాలను ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ హయంలో చాలమందికి ఇండ్ల స్థలాలు మంజూరు చేశారని వారందరికీ తక్షణమే స్థలాలను చూపించాలి. గతంలో ఇచ్చిన పట్టాలున్న గృహాలన్నింటినీ ఫ్రీ రిజిస్ట్రేషన్ ప్రభుత్వం చేయించడం, పంచాయితీలలో శానిటేషన్ ని మెరుగు పర్చాలని ఈ మహాసభ తీర్మానించింది. ఈ మహాసభలో కే. రంగారావు, ఆర్. రామకృష్ణ, డి.నారాయణ,రావు, రామకృష్ణ, బి.శ్రీను, ఎస్స్.ఏ రెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సంకల్ప్ సేవలు ప్రశంసనీయం

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే దూప ప్రాంత విద్యార్థులకు ఆర్.టి.సి. బస్ పాస్ కల్పించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ సంకల్ప్ సేవలు ప్రశంసనీయం అని లయన్స్ క్లబ్ వి.డి.జి.-2 చిట్నిడి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ జగన్నాధపురం చర్చ్ స్కేర్ వద్దగల నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సంకల్ప్ ఆధ్వర్యంలో బస్ పాస్ పంపిణి కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ లావణ్య సమయ మంత్రి అద్యక్షత వహించగా వి.డి.జి.-2 చిట్నిడి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అంత ఉన్నతంగా చదువుకుని భవిష్యత్లో మరొకరికి సాయం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సంకల్ప్ ఎల్.సి.ఎఫ్. కో-ఆర్డినేటర్ మెట్ట రాధసరస్వతి, రీజన్ చైర్మన్ రాజేశ్వరి, స్కూల్ హెచ్.ఎం. మూర్తి, ఆర్.టి.సి. అధికా రులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ గుంతలు పిచ్చి మొక్కలతో అడవిలా తయారైన ఏటిగట్టు

– భయాందోళనలో లంక రైతులు
– జాడే లేని సంబంధిత అధికారులు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలంలో గోదావరి తీర ప్రాంత గ్రామాలైన కానూరు అగ్రహారం, తీపర్రు, కాకరపర్రు, ముక్కామల, ఖండవల్లి, మల్లేశ్వరం, కడింపాడు, గ్రామాల ప్రజలను గోదావరి వరదల నుండి కాపాడటానికి నిర్మించిన ఏటిగట్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీ గుంతలు ఏర్పడి పిచ్చి మొక్కలతో చెట్లతో అడవివలె తయారై లంక గ్రామాల ప్రజలు భయాందోళ నలకు గురి అయ్యేలాతయారయింది. రోడ్డు ఉపరితలం నుండి లోపలకు సుమారు మూడు అడుగులు మేర గుంతలు ఏర్పడి నీరు నిలవ ఉండటంతో గోదావరి లంక ప్రాంతం నుండి వ్యవసాయ ఉత్పత్తులను తరలించే రైతులువాహనదారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు ఎవరు ఇక్కడికి రాకపోవడం గోదావరి లంక ప్రాంతాల్లో పండించే పంటలన్నీ మార్కెట్లకు తరలించడానికి ఏటిగట్టే ఏకైక మార్గంగా ఉండటం ఈ ఏటిగట్టు పై రాత్రి సమయాల్లో ఏదైనా జరగకూడనిదిజరుగుతే బాధ్యత ఎవరిది అని లంక గ్రామాల రైతులు వాహనదారులు భయాందోళన కు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఏటిగట్టుకు మరమ్మత్తులు చేయించవలసిందిగా కోరుతున్నారు.

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

పిఠాపురం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను అత్యంత నాణ్యతతో త్వరితగతిన గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం పిఠాపురం రథాలపేట డా.బీఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆర్డీవో ఇట్ల కిషోర్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ, ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాస రావు, కాకినాడ డీఎల్డీవో పీ.నారాయణమూర్తిలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, ఫించను, బియ్యం కార్డులు మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, కేఎస్ఈజెడ్ భూమి ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు, వైద్య ఆరోగ్యం, ఆరోగ్య శ్రీ సేవలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి అంశాలకు చెందిన 206 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పచ్చని గ్రామాలకు కెబికె బయోటెక్ గండం!

1పేజి తరువాయి

యాజమాన్యం నట్టేట ముంచిందని తీవ్రంగా విమర్శలు ఉన్నాయి. నేరుగా రైతుల నుంచి ఎప్పుడూ ఈ ఇథనాల్ కంపెనీ ఒక్క గింజ కూడా గిరాకీ ధరకి కొనలేదు. స్థానికంగా ఉద్యోగాలు కలే...కంపెనీ నుంచి విషవాయువుల ఆధారిత దుర్వాసన, జలాలు కలుషితం కావడం నిత్యం జరుగుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కంపెనీ మనుగడ కోసం లక్షల గ్యాలన్ల నీరును వాడుతుండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఈ ఫ్యాక్టరీ వెదజల్లే దుర్వాసన 20 కిలోమీటర్ల వరకూ విస్తరించింది. విషవాయువులు వ్యాపిస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.గాలిలో కర్బన శాతంపెరుగుతోంది. వ్యర్థాలను శుద్ధి చేయడం లేదట. కాలుష్యం, దుర్వాసన భయంతో ఈ గ్రామాల పరిధిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిజానికి కంపెనీలో వ్యర్థాలను ఎలా శుద్ధి చేస్తున్నారో ఎప్పటికప్పుడు కంపెనీ రిజిస్టర్‌లో నమోదు చేయాలి. వాటి పరిశీలనకు బయట వ్యక్తులను అనుమతించాలి...కానిఅనుమతించడం లేదు. అలాగే ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కూడా పంపాలి. కాని అలాంటి నివేదిక ఏదీ ఆ సంస్థ వెబ్‌సైట్‌పై కనిపించడం లేదు. ఈమధ్యకాలంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బృందం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇథనాల్ కంపెనీని సందర్శించి అంతా సవ్యంగానే ఉందని అబద్ధపు రిపోర్టులను విడుదల చేస్తున్నట్లుగా ప్రజలు విమర్శిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ ఇథనాల్ కంపెనీ ఎలాంటి విధ్వంసాన్ని సృష్టించనుందో అని ప్రజలు భయం గుప్పిట్లో బ్రతుకుతున్నారు. అత్యంత ప్రమాదకరమైన ఈ ఇథనాల్ ఫ్యాక్టరీపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రత్యేక నిఘా అధికారుల బృందంతో ఏర్పాటు చేసి, ఎటువంటి కాలుష్య కారకాలు, వ్యర్థ జలాలు శుద్ధి చేయకుండా బయటకు వదలకుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పాటు, పిడిఎస్ చౌక బియ్యం నూకలు మాఫియా పంజాలో ఫ్యాక్టరీ లేకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

సమస్యల వలయంలో పిఠాపురం మున్సిపాలిటీ

– ఎక్కడి సమస్యలు అక్కడే
– అక్రమ నిర్మాణాలపై నోరు మెదపని అధికారులు
– పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలపై కౌన్సిలర్ల ఆగ్రహం

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఎక్కడి సమస్యలు అక్కడే, కాలువల్లో తీసిన మట్టి మళ్ళీ కాలువల్లోకే వెళుతుంది. పట్టణ పారిశుద్ధ్యం పడకేసింది. కుళాయిల వెంట మురికి నీరే ప్రజలకు దిక్కవుతుంది. ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా...? రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పట్టణం పరిస్థితి ఇది. మున్సిపల్ చైర్మన్ గండేపల్లి సూర్యావతి రామారావు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సమస్యలను ఏకరుపెట్టారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, కనీసం రెండు రోజులకు ఒకసారి కూడా చెత్తను తీసుకువెళ్లే ట్రాక్టర్లు రావడం లేదని, ఎక్కడికక్కడ చెత్త గుట్టలు గుట్టలుగా పేరు పోవడంతో... ప్రజల రోగాల బారిన పడుతున్నారని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఎక్కడికక్కడ మంచినీటి సరఫరా పైపులకు పగుళ్లు ఏర్పడి, డ్రైనేజీ వాటర్ మున్సిపల్ కుళాయిలు వెంబడి వస్తుందని, ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని నిలదీశారు. పట్టణానికి చెందిన ఒక కాంట్రాక్టర్ బినామీలు ద్వారా టెండర్లు వేయించి, పనులను దక్కించుకుని ఎటువంటి పనులు చేయకుండా... బిల్లుల కోసం ఒత్తిడి తెస్తున్నారని, ఆ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఎటువంటి బిల్లులు చెల్లించవద్దని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు మాట్లాడుతూ... స్థానిక రజాలపేట వద్దన్న అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసి, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా... మళ్లీ మొదటికే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురం పట్టణంలో భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా... కనీసం కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల నుండి, ప్రజా సంఘాల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నా, కలెక్టర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సైతం పక్కదారి పట్టించేందుకు పావులు కదుపుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వాలంటీర్లను కొనసాగించాలని ధర్నా

– బకాయి 4 నెలల వేతనం చెల్లించి, 10వేల వేతనం హామీని అమలు చేయాలని డిమాండ్

కాకినాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా లక్ష 30 వేల మంది వాలంటీర్లను కొనసాగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్ల యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు డి.రమేష్, ఎన్. నాగలక్ష్మి,సంతోషిణి,వరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు వాలంటీర్లందరిని కొనసాగిస్తామని, 10 వేలు వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని, ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ, కొనసాగింపుపై స్పష్టతగానీ, పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 1,30,000 మంది వాలంటీర్లు రోడ్డు మీదకు వచ్చి పోరాడడం మినహా మరొక దారి లేదని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో వాలంటీరు ఉద్యోగమే ప్రధాన ఆదాయ వనరుగా కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు ప్రాణాలకు తెగించి పనిచేసినా ఉద్యోగ భద్రత లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తుందని, వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామా చేయించినవాళ్లపై కఠిన చర్యలు తీసుకుని, రాజీనామాలు చేసినవారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు.ఈ ఆందోళనలో సిఐటియు జిల్లా కోశాధికారి మాలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, వాలంటీర్లు సంతోషిణి, ఎన్.నాగలక్ష్మి, బి.కుమారి, కె.దుర్గాదేవి, వరలక్ష్మి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ పోలిరెడ్డి సత్యనారాయణకు నివాళులర్పించిన మంత్రి దుర్గేష్



పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు రూరల్ మండలం ఉనకరమిల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోలిరెడ్డి సత్యనారాయణ అనారోగ్య కారణాలతో మరణించిన సంగతి తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సెప్టెంబర్ 30వ తేదీ సోమవారం ఉనకరమీల్లి గ్రామానికి వచ్చి మాజీ సర్పంచ్ పోలిరెడ్డి సత్యనారాయణ పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మృతి చెందిన పోలిరెడ్డి సత్యనారాయణ నిడదవోలు రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నంకు స్వయాన పెద్ద నాన్న.ఈ సందర్భంగా పోలిరెడ్డి సత్యనారాయణ కుమారుడు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ పోలిరెడ్డి ప్రసాదు ను ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి కందుల దుర్గేష్. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ వెంట జనసేన తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్

పెద్దాపురం,మేజర్ న్యూస్ : అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ఆదేశించారు. సాధారణ సమావేశం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టి పెట్టలని తెలిపారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డుల సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరిగింది. షాపు అద్దెల సంబంధించిన అంశాన్ని వాయిదా వేయాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఆదినారాయణరావు, మున్సిపల్ టిపిఓ ఫణికుమార్, టిపిఎస్ శ్రీరమ్య, ఆర్వో వేదుల చంద్రశేఖరం, ఏఇ జీవ కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర్, కౌన్సిల్ గుమస్తా (సి1) అత్తిలి వీర్రాజు, మున్సిపల్ ఆర్ఐపాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలి

- ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

- ఐటీడీఏ గ్రీవెన్స్‌కు పోటెత్తిన జనం

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎయస్.దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, ఎల్.ఎం.సి. స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, ఐటీడిఎ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ హైవే 516 రోడ్డుకు ఇరువైపులా భూములు కోల్పోయిన బాధితులతో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి వివిధ సమస్యలపై సుమారు 300 వరకు వినతి పత్రాలు గ్రీవెన్స్ లో అందజేసారు. దేవీపట్నం మండలం తున్నూరు పంచాయతీ పరిధిలోని వేములకొండ నుండి తున్నూరు వరకు నాలుగు కిలోమీటర్లు బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని, ఆకూరు నుండి మామిడి వలస వరకు ఐదు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని తున్నూరు పంచాయతీ సర్పంచ్ సాదల విజయభాస్కర్ రెడ్డి, బచ్చల బొజ్జిరెడ్డి, బచ్చల సునీత వినతి పత్రాన్ని సమర్పించారు. రంపచోడవరం మండలం పందిరి మామిడి జంక్షన్ నుండి నుండి వై.రామవరం మండలంచవిటి దిబ్బల వరకు ఏర్పాటుచేసిన రోడ్డు పనులు పూర్తిచేయాలని ఎంపీటీసీ బచ్చల మంగ, చిలకల సత్యనారాయణ, కింటుకూరి సూరిబాబు తదితరులు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు పెద్ద భీంపల్లిలో గిరిజనులకు ఏర్పాటు చేసిన ఆర్ & ఆర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం, స్కూలు భవనం, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా కాలనీ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 18 సంవత్సరాలు నిండినవారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పివిటిజిలకు ఐదు ఎకరాల సాగు భూమి ఏర్పాటు చేయాలని నడిపూడి భాను శంకర్, కుండ్ల సాయి కుమార్ రెడ్డి, కుండ్ల కృష్ణారెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు గ్రామంలో గ్రామ కంఠం భూములకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని, గుర్తేడు పంచాయతీలోని గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఆకు మామిడి కోట గ్రామము నుండి పాతకోట వరకు రోడ్డు మొత్తం పాడైపోయిందని కొత్త రోడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా పాతకోట వరకు ప్రస్తుతం ఒక బస్సు తిరుగుతున్నదని ఇంకొక బస్సు ఏర్పాటు చేయాలని గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె దుష్యంతుడు దరఖాస్తు సమర్పించారు.

ఇంకా వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ జమాల్ భాష, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, జిల్లా ఫైర్ సర్వీస్ అధికారి లక్ష్మణస్వామి, సబ్ డిఎఫ్ఓ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, డోమా పిడి శివయ్య, మొబైల్ మెజిస్ట్రేట్ జాన్ రాజ్, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, వెలుగు ఏపిడి దేగలయ్య, డిఎల్‌పిఓ అబ్బులు, డాక్టర్ ఇందిరా, డియల్ డిఓ కె.కోటేశ్వరరావు, పిహెచ్ఓ చిట్టిబాబు, పిఎఓ యల్.రాంబాబు, ఉపాధి హామీ పథకం ఏపీ డి జి.శ్రీనివాసరావు, ఏడిఏలు సిహెచ్ కెవి చౌదరి, ఏడియం & హెచ్ఓ జి.శిరీష, సూపండెంట్ బి.కిషోర్, ఏటిడబ్ల్యుఓ రామ తులసి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, బాల సుందర్, మల్లికార్జున, రవికుమార్, సుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, ఎంపీడీవో హరికృష్ణ, ఏఎంఓ సి.శ్రీహరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్రబాబు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్‌లో చోరీ కేసులో నిందితులు అరెస్ట్

- చోరీ సొత్తు రికవరీ

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి శ్రీ రామకృష్ణ రైస్ మిల్లులో 12 లక్షల 45 వేల నగదు చోరీ అయిన కేసులో 6 గురు నిందితులను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసినట్లు నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్ తెలియజేశారు. సెప్టెంబర్ 30వ తేదీ సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ నిందితులునుండి,పోయిన నగ దును రికవరీ చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్‌తో పాటు పెరవలి ఎస్సై పి అప్పారావు మరియు వారి సిబ్బంది హాజరయ్యారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 11 అర్జీలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీర మణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ఎఓ మైధిలి, ఎ.ఎస్.డబ్లూ.ఓ వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

మన ఇల్లు నందు అశ్విక్ శ్రీరామ్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న ఎస్సై మౌనిక

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మన ఇల్లు నందు సోమవారం ఎస్సై మౌనిక, మహేష్ దంపతుల తనయుడు అశ్విక్ శ్రీరామ్ జన్మదినం పురస్కరించుకుని వృద్దులకు పండ్లు, స్వీట్లు, భోజనాలు అందజేశారు.ఈ సందర్భంగా మన ఇల్లు నందు ఉన్న వృద్దులు, మహిళలు అశ్విక్ శ్రీరామ్‌ను దీవించారు.ఈసందర్భంగా మన ఇల్లు సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కోదాడలో ఆక్రమణకు గురి అవుతున్న స్మశాన వాటిక

- ఆవేదన వ్యక్తం చేస్తున్న కోదాడ గ్రామస్తులు

తొండంగి,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం వర్గం తొండంగి మండలం కోదాడ గ్రామంలో రెండు గ్రామాలకు సంబంధించిన స్మశాన వాటిక గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం కేటాయించిన భూమిలో సమాధులు చేసుకునే వాళ్ళమని గ్రామస్తులంటున్నారు. కానీ ఇప్పుడు ఈ భూమి నాదని ఒక ఆసామి స్మశాన వాటికను మొత్తం దమ్ము పట్టి వ్యవసాయం చేయడానికి సిద్ధమైన సమయములో గ్రామస్తులంతా అడ్డగించగా దమ్ము పట్టే ట్రాక్టర్ వదిలి వెళ్లిపోయారు. ఆ గ్రామ ప్రజలంతా స్మశాన వాటికను ఆక్రమించుకోవడమా ఇది చాలా విడ్డూరంగా ఉందని ఇలాంటి పరిణామాలు సినిమాలలో చూసేవాళ్ళమని కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామని గ్రామస్తులంటున్నారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఏదైనా సరే ఇది ఇరు గ్రామాలకు చెందిన స్మశాన వాటిక కాబట్టి ఈభూమి ఆక్రమణజరగకుండా న్యాయంచేయమని కోరుతున్నామన్నారు. ఇరు గ్రామ ప్రజలు కూడా ఈ స్మశాన వాటిక ఇలా కబ్జా చేస్తే మేము ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆకట్టుకున్న విగ్రహాల ప్రదర్శన

కాకినాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన రాయ్ ఎంటర్ ప్రయిజస్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టౌన్‌హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన విగ్ర హాలు మరియు మసాజ్ వస్తువుల ప్రదర్శన విశేషంగా ఆకట్టు కుంది. సంస్థ అధినేత రాజారామమో హన రాయ్ చౌదరి మాట్లా డుతూ వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా దేవతా విగ్రహాలు మరియు ఆరోగ్య సంభదిత వస్తువులను తయారు చేయడంలో ప్రత్యేక గుర్తింపు వుందని అన్నారు. అతి తక్కువ ధరలకే వస్తువులను అందించడంలో తమ సంస్థకు మంచి పేరుందన్నారు. దేవతా విగ్రహాలలోనే అనేక రకాలైనవి సుందరంగా తీర్చిదిద్దడంలో మంచి అనుభవజ్ఞులైన శాస్త్రఅంశాలు తెలిసిన నిష్ణాతులైనవారు పనిచేస్తున్నారని చెప్పారు. ఆరోగ్య సంబంధిత వ్యాయామ పరిక రాలు అత్యాధునిక పరిజ్ఞానంతో రూపొందించడం జరిగిం దన్నారు. ఏవిధమైన సమస్యలు లేకుండా మసాజ్ పరికరాలు కూడా అతి తక్కువ ధరలకే లభిస్తుందని చౌదరి చెప్పారు.ఈ ప్రదర్శనను టౌన్‌హాల్ అధ్యక్షులు నానాజీ, కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ధనసాగర్ ప్రసాద్, సుబ్రహ్మణ్యే శ్వరరావు, భమిడిపాటి శ్రీకృష్ణ,సిహెచ్ శ్రీనివాస్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, బచ్చుశేఖర్,సుసర్ల సుబ్రహ్మ ణ్యం, పెదిరెడ్డి సతీష్, నెక్కంటి శ్రీనివాస్, గోలి రఘునాథ్, రవిరాజ్, వి.వి.సుబ్ర హ్మణ్యం (మాస్టార్)ఎల్.ఐ.సి.కుమార్, వై.ఎస్.ఎన్.శ్రీని వాసరావు,రాధ,గొల్లబాబు, పరసురామ్‌తోపాటు అధికసంఖ్యలో ఈ ప్రదర్శనను తిలకించినవారిలో వున్నారు.

మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీలు స్వీకరణ

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్: సోమవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు మున్సిపల్ కమీష నర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పట్టణ పరిధిలో వివిధ సమస్యలపై సోమవారం ఉదయం 9.30 గంటల నుండి అర్జీలతో పాటు ఫోన్ ద్వారా సమస్యలను స్వీకరిం చడం జరుగుతుందని, అలాగే ఈఅర్జీలను వెంటనే పరిష్కరిస్తు న్నామని, కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వేదుల చంద్రశేఖరం, టిపిఓ ఫణికుమార్, ఏఇ జీవకృష్ణ ప్రసాద్,ఆర్ఐ గంగాధర్, అకౌంటెంట్ సుబ్బలక్ష్మి, తాతాజీ, పాల్గొన్నారు.

ఎస్సై మౌనికను మర్యాదపూర్వకంగా కలిసిన మాచవరం వస్త్ర వ్యాపారులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎస్సై మౌనికను సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పెద్దాపురం పట్టణంలో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ అయిన మాచవరం ఏడుకొండలు బట్టల షాపు మేనేజింగ్ పార్ట్‌నర్స్ కాదా నాగేశ్వరరావు, గాడి సత్యనారాయణలు మర్యాదపూర్వకంగా కలుసుకుని, దుశ్శాలువతో సన్మానించారు. వారి వెంట పలువురు వస్త్ర వ్యాపారులు, తదితరులు ఉన్నారు.

ఆర్డీఓ శ్రీరమణిని మర్యాదపూర్వకంగా కలిసిన తహశీల్దార్ వెంకటలక్ష్మీ

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీరమణిని సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డిప్యూటి తహశీల్దార్ టి.కాంతారావు, పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల మాలమహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులుగా నాగవరపు నాగరాజు

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : మండల మాలమహానాడు నూతన కార్యవర్గాన్ని అ మండలంలోని 16 గ్రామాల దళిత నాయకులు, యువకులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబాజీపేట జయంతి నగర్ ఎదురుగా వ్యవసాయ క్షేత్రంలో జరిగిన మాలమహానాడు మండల సమావేశంలో మండల మాల మహానాడు అధ్యక్షులుగా నాగవరపు నాగరాజు, ఉపాధ్యక్షులుగా నెల్లి వెంకటరమణ, సెక్రెట రీగా నాగాబాత్తుల సుధాకర్, జాయింట్ సెక్రెట్రగా బీర సురేష్, కోశాధికారిగా కోటహనుంతురావు,మెంబెర్‌గా గోసంగి కుమార స్వామిలను ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో నూకపేయి చిన్న, గోసంగి సత్యనారాయణ, జల్లి బాలరాజు, మైలే అందరావు, ముత్తాబత్తుల ప్రశాంత్, నెల్లి ఏడుకొండలు, చిన్నం బాలయోగి, కోట సత్తిబాబు, గోగి శ్రీరాముర్తి, నక్కా భాస్కర్, మట్టా వెంకటేశ్వర్రావు, సత్యానందం, వడలి కృష్ణమూర్తి, కొల్లి శ్రీను, నెల్లి ప్రసాద్, కోట గోపి, బుచ్చిబాబు, పులిదిండి పండు, నాగవరపు అన్నవరం, ఏడుకొండలు, చింతపల్లి వెంకటేశ్వరరావు, గోసంగి శేఖర్, జయబాబు, కోట విజయరాజు,కుసుమ శ్రీనివాసరావు, వర్మ, భాస్కర్‌రావు, గంటి శ్రీను, అధిక సంఖ్యలో దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కొబ్బరి ధర ఆధరహెూ.. కొబ్బరి రైతులకు లాభాల పంట

- కొబ్బరి రైతులు, వ్యాపారస్తుల నష్టాలకు తెర

- గత ఐదు సంవత్సరాల కార్మికుల వలసలకు తెర

- కొబ్బరి తోటలను తీసేసిన రైతులు విలవిల

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం లో కోనసీమ తర్వాత ఎక్కువ విస్తీర్ణంలో కొబ్బరి తోటలు ఉండేవి. అప్పట్లో కొబ్బరి తోటకు పెట్టుబడి తక్కువగా ఉండటం కూలీలు ఖర్చు లేకపోవడం వంటి కారణాలతో రైతులు కొబ్బరి తోటలను పెంచడంలో ఆసక్తి చూపించేవారు. అయితే తదనంతర పరిణామాలతో కొబ్బరికి వైరస్ సోకి కనీస దిగుబడి రాకపోవడం ఖర్చులు అధికమవడంతో చాలామంది రైతులు కొబ్బరి తోటలను తీసివేశారు. ఉన్న కొద్దిమంది రైతులు కొబ్బరి తోటలలో అంతర పంటగా కోకో పంటను వేసి కోకో పంట ద్వారా తమ నష్టాలను భర్తీ చేసుకున్నారు. దాంతో కొబ్బరికాయల వ్యాపారం చేస్తూ ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతులు చేస్తూ దర్జాగా బతికే కొద్ది మంది వ్యాపారస్తులు తీవ్ర నష్టాలు పాలై ఆస్తులు అమ్ముకున్న సంఘటనలు కూడా పెరవలి మండలంలో అనేకం ఉన్నాయి. పెరవలి మండలంలో సుమారు 10 వేల మంది కొబ్బరి దింపు కార్మికులుగా వలుపు కార్మికులుగా లోడింగ్ అన్లోడింగ్ లో పనిచేస్తూ ఉపాధి పొందేవారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా వారిలో సగం మందికి పైగా పని లేక ఇతర పనులు చేయలేక తీవ్రవడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం కొబ్బరి మార్కెట్‌లో ధర డబుల్ అవ్వడం, వెయ్యి కాయల ధర రెట్టింపు అవ్వటం తో రైతుల,కొబ్బరి వ్యాపారస్తుల, దింపు కార్మికుల లోడింగ్ అన్లోడింగ్ లో పనిచేసే కార్మికుల ఆనందానికి అవధులు లేవు. గత కొద్దిరోజులుగా కొబ్బరి ధరలు భారీగా పెరిగాయి.. నెల వ్యవధిలోనే ధర డబుల్ అయ్యింది.వెయ్యి కొబ్బరికాయల ధర ఏకంగా రూ.9వేల నుంచి రూ.18వేలకు పెరిగింది. దీంతో రైతులు,వ్యాపారస్తులు ఆనందంలో ఉన్నారు. పెరవలి మండలంలో కొబ్బరి రైతులకు మంచి రోజులొచ్చాయి అని సంతోషిస్తున్నారు. రైతులకు లాభాలపంట పండింది. కొబ్బరి కి ప్రసిద్ధిగాంచిన కోనసీమ మార్కెట్‌లో కొబ్బరికాయల ధర నెల వ్యవధిలోనే రెట్టింపు అయ్యింది ధర రికార్డు స్థాయికి చేరింది. వచ్చే నెలలో ఈ ధరలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. దసరా, దీపావళి పండుగలు వరుసగా ఉండటంతో కొబ్బరి ధరలు రూ.20వేలకు చేరొచ్చని రైతులు, వ్యాపారులు భావిస్తున్నారు. దీంతో పెరవలి మండలంలోని కొబ్బరి పండించే రైతులు, గత ఐదేళ్లుగా నష్టాలు చూస్తున్న కొబ్బరి వ్యాపారస్తులు, గత ఐదు ఏళ్ళుగా సరైన పని లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన నైపుణ్యం గల కొబ్బరి దింపు, వలుపు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత కొబ్బరికి రికార్డుస్థాయిలో ధర వచ్చిందని రైతులు, వ్యాపారులుచెబుతున్నారు.ఈ లెక్కన చూస్తే.. ఒక్కో కాయ రవాణాకు రూపాయి నుంచి 1.50 వరకు పడుతోందంటున్నారు వ్యాపారులు. ఈ ప్రాంతం నుంచి కొబ్బరికాయలు కొబ్బరి బొండాలు ఏపీలోని మిగిలిన ప్రాంతాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ముంబై, ఉత్తరప్రదేశ్‌కు రవాణా చేస్తున్నారు. అలాగే కురిడీ కొబ్బరికాయలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, హర్యానాకు ఎగుమతి అవుతున్నాయి. అలాగే మరికొన్ని రాష్ట్రాల నుంచి వ్యాపారులు నేరుగా కొబ్బరికాయలు కొనేందుకు పెరవలి మండలంలోని వివిధ ప్రాంతాలకు వస్తున్నారు. మొత్తానికి కొబ్బరి రైతులకు మంచి రోజులు వచ్చాయని ఇన్నాళ్లు అశ్రద్ధ చేసిన కొబ్బరి తోటలను శుభ్రం చేస్తున్నారు. కొబ్బరి ఇప్పుడు లాభాలు కురిపిస్తోంది. పెరవలి మండలంలో కొబ్బరిని ఎక్కువగా సాగు చేసేవారు సరైన ధరలు లేక ఇబ్బందిపడ్డారు అనేది గతం. ఇప్పుడు మార్కెట్‌లో ధరలు పెరగడంతో కొబ్బరి రైతులు ఆనందంలో ఉన్నారు. రైతు కళ్ళల్లో ఆనందమే సమాజానికి దేశానికి ఆనందం అని చెప్పవచ్చు.

పిఠాపురంలో అక్రమ కట్టడాలు అరికట్టండి...

- పరిధి మించిన నిర్మాణాల కారణంగా కట్టడాలు వాలిపోతున్నాయి

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు రామకృష్ణ

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణ పరిధిలో నేల స్వభావం పరిశీలన చేయకుండా జీ2ని మించి బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు చెప్పడం ద్వారా అవి వాలిపోయే కూలిపోయే పరిస్థితిలు నెలకొన్నాయని, అటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని పిఠాపురం సిపిఐ నాయకులు ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పేదవారు ఇండ్లస్థలం మంజూరు విషయంగాని, కట్టడాలకుగాని పైనుండి కిందివరకు పర్మిషన్ అవసరమవుతుందని, కానీ పిఠాపురం పట్టణంలో పరిమితికి మించి భారీ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా... సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. అక్రమ భవన నిర్మాణదారులు కాసులు కురిపిస్తారని, పేదవారు అర్జీలు మాత్రమే ఇస్తారని అన్నారు. రాబడి ఉంటే తలరాతలే మార్చేస్తారని, రాబడి లేకపోతే పేదవారి వైపు తలెత్తి చూడరని, రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పట్టణం అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందన్నారు. పిఠాపురం జగ్గయ్య చెరువులో ఖాళీగా ఉన్న భూములను పేదలకు ఇవ్వమంటే కారణాలు చెప్పారని, అదేవిధముగా అగ్రహారంలో గ్రీన్ క్లోత్ కాంపౌండ్ వాలు ఏర్పరచుకున్నారని, దానిమీద అనేక పిర్యాదు చేసినా కమీషనర్ పట్టించుకోవడం లేదని, మోహన్ నగర్లో ఒక అసామి 20 సెంట్లు కాజేసే మార్గం ఎన్నుకున్న ఆవిషయం బయటికి పొక్కకుండా అంతా గప్ చుప్ అయిపోయారని అన్నారు. శ్రీ పాద శ్రీ వల్లభ మహా సంస్థానం పరిధిలో బిల్డింగులు 4నుండి,5 అంతస్తులు నిర్మిస్తున్నారని, ఈ అంతస్థులలో 25వరకు గదులు, ఈ గదుల్లో అద్దెకు వచ్చేది మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ , మద్రాసు లాంటి ఇతర రాష్ట్రల భక్తులు వచ్చి వుంటున్నారని, ఈ క్రమంలో ఎటువంటి అనుమతులు లేని మరియు బలము లేని బిల్డింగుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కూలిపోతాయోమో, ప్రమాదం జరుగుతుందేమో అనే సదుద్దేశంతో... ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తుంటే... అలాంటివారిపై కక్షసాధింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు మరియు ఇరుకు సందులలో నిర్వహిస్తున్న లాడ్జిలపై... జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పిర్యాదుల వేదికలో పిర్యాదు చేసినట్లుగా రామకృష్ణ మీడియాకి వివరించారు.

విశ్వకర్మ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

పిఠాపురం, మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా నూతన విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఏర్పాటయింది. రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అనుబంధ సంఘం 563/73 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టోజు సన్నయ్య దాసు,ఎన్నికల అధికారి ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన గౌరవ అధ్యక్షులు పుట్ట భాస్కర్ రావు, పెంటపాటి వీరబాబు కాకినాడ జిల్లా అధ్యక్షులుగా కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వెదురుపర్తి గాయత్రి అప్పాజీ ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే